RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

గురువారం 24 - 09 - 2026

# ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

- ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా.
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశం.



నిజామాబాద్ సెప్టెంబర్ 23 ( ప్రజాగళం ప్రతినిధి ) ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్ల కోసం క్షేత్ర స్థాయిలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. అక్టోబర్ 1వ తేదీ నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు శ్రీకారం చుడతామని అన్నా రు. ఈ నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లు ఎంపీడీఓలతో కీలక అంశాలపై సమీక్ష జరిపారు. ధాన్యం అమ్మకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ కార్యాచరణతో సన్నద్ధం కావాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో సదుపాయాల కల్పనతో పాటు, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గుర్తించిన గిడ్డంగులు, ఫంక్షన్ హాళ్లు, ఆయా ప్రదేశాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించారు. కాగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్ణీత గడువు కంటే ముందే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తప్పవని అన్నారు. మ్యాపింగ్ కాని వారికి, పేర్లు ఇతర వివరాలలో వ్యత్యాసం ఉన్న వారికి ఇంకనూ నోటీసులు జారీ చేయకపోతే తక్షణమే అందించాలని, నోటీసులు ఇచ్చిన వారి హియరింగ్

2లో

## శ్రీ ఓం గణేష్ మండలి యందు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న పోలీస్ కమిషనర్

నిజామాబాద్ : పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల " శ్రీ ఓం గణేష్ మండలి" వద్ద నేడు మధ్యాహ్నం నమయంలో " అన్నదాన కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిలుగా కమిషనర్ పి.సాయి చైతన్య, మరియు అదనపు కలెక్టర్ భుజంగా రావ్ పాల్గోన్నారు. మొదట పూజా కార్యక్రమం అనంతరం పోలీస్ కమిషనర్ మరియు అదనపు కలెక్టర్ కలిసి "అన్నదాన కార్యక్రమం" లో పాల్గోని వచ్చినటు వంటి వారికి స్వయంగా భోజనం వడ్డించడం జరిగింది. ఈ అన్నదాన కార్య క్రమంలో పెద్ద మొత్తంలో స్నేహా సొసైటీ , గ్రేసీ ఆర్గనైజషన్ విధ్యార్దులు మరియు పోలీస్ సిబ్బంది, సామన్య ప్రజలు హాజరు కావడం జరిగింది. ఈ కార్యమ్రం లో అదనపు డి.సి.పి శుభం ప్రకాష్ , అభిగ్యాన్ మాలవియా, సురేష్, సందీప్ , టి. పరమేశ్వర్ , రాజశ్రీ , శ్రీకాంత్ రెడ్డి , నిజామాబాద్ టౌన్ ఏసిపి ప్రకాష్ , ఎ.ఆర్ ఎ.సి.పి కృష్ణ , సి టి సి ఎ.సి.పి శ్రీ రాజశేఖర్ , ట్రాఫిక్ ఏసిపి శ్రీ మస్తాన్ అలీ , సి. ఐ లు , ఎస్. ఐ లు , రిజర్వు ఇన్స్పెక్టర్స్ లు , ఆర్.ఎస్.ఐలు , ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ ఓం గణేష్ మండలి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న సీపీ.



నిజామాబాద్ క్రైమ్ , సెప్టెంబర్ 23( ప్రజాగళం ) జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన శ్రీ ఓం గణేష్ మండలి వద్ద బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,అదనపు కలెక్టర్ భుజంగా రావ్ లు పాల్గోన్నారు. మొదట పూజా కార్యక్రమం అనంతరం పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్ లు కలిసి అన్నదాన కార్యక్రమం లో పాల్గోన్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్నేహా సొసైటీ , గ్రేసీ ఆర్గనైజషన్ విధ్యార్దులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) శుభం ప్రకాష్ , ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియా, అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ , ప్రోబ్షనరీ డిప్యూటీ కలెక్టర్ సందీప్ ,జిల్లా ఫైర్ ఆఫీసర్ టి. పరమేశ్వర్ ,డి ఎం హెచ్ ఒ రాజశ్రీ ,జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , నిజామాబాద్ టౌన్ ఏసిపి ప్రకాష్ , ఎ.ఆర్ ఎ.సి.పి కృష్ణ , సి టి సి ఎ.సి.పి రాజశేఖర్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , సి. ఐ లు , ఎస్. ఐ లు , రిజర్వు ఇన్స్పెక్టర్స్ లు , ఆర్.ఎస్.ఐలు , ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నయాబాది అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు సీమంతం, చిన్నా రులకు అన్నప్రాసన.

ఎడపల్లి,సెప్టెంబర్ 23: (ప్రజా గళం) ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాది లోగల గంగా మణి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భవతు లకు సీమంతం కార్యక్రమం కన్నుల పండువగా నిర్వ హించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రం టీచర్ గంగామణి గర్భిణులకు పసుపు,కుంకుమ,స్వీట్లు, పూలు,పండ్లు,బ్లౌజ్,గాజులతో సాంప్రదాయబద్ధంగా ఒడిలో పెట్టి అక్షింతలు వేసి వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు సీమంతం కార్యక్ర మం పండువగా నిర్వహించారు. అలాగే సెంటర్ లోని చిన్నారులకు అన్నప్రసాన చేసి తినిపించారు. ఈ కార్య క్రమంలో అంగన్ వాడి టీచర్ గంగామణి,గర్భిణీ మహి ళలు,బాలింతాలు,చిన్నారులు ఉన్నారు.



## గణేష్ శోభాయాత్రకు ఆటంకాలు లేకుండా చూడాలి.

- అన్ని శాఖల సమన్వయంతో ముందుకువెళ్ళాలి
- రూట్ మ్యాప్ పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే.



నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 23( ప్రజాగళం ) ఇందూరులో నిర్వహించే వినాయకుడి శోభాయాత్రకు అధికారులు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని దుబ్బ చౌరస్తా నుంచి లలితా మహల్, గాంధీ గంజ్, నెహ్రూ పార్క్, గాంధీ చౌక్, పవన్ టాకీస్, గాజుల్ పేట్, పెద్ద బజార్, గోల్ హనుమాన్ మీదుగా వినాయకుల బావి వరకు శోభాయాత్ర రూట్ మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందూరులో నిర్వహించే గణపతి శోభాయాత్ర ఎంతో ప్రత్యేకమైనది అన్నారు. సుమారు వందేళ్లుగా అనంత చతుర్దశి (ఈ నెల 25న) రోజున ప్రత్యేక రథంలో వినాయకుడి శోభాయాత్ర కొనసాగుతుందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని, విద్యుత్,

2లో

# యమపాశంగా మారిన విద్యుత్ కండక్టర్ తీగలు.గాల్లో కలిసిన నిండు ప్రాణం

## రోడ్డున పడ్డ కుటుంబం..
## పంటపొలాల్లోనే వేలాడుతున్న విద్యుత్ తీగలు.
## అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం.



ఆర్మూర్, సెప్టెంబర్ 23 (ప్రజాగళం) ఆలూర్ మండలం గగ్గపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఓకుటుంబం రోడ్డున పడేసింది. ఆ శాఖ అధికారుల పై కుటుంబం సభ్యులు, గ్రామస్తులు తీవ్ర హాగ్రహం వ్యక్తం చేస్తున్నా రు.వ్యవసాయ పొలాల మధ్య ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.గగ్గుపల్లి గ్రామ శివారులోని పంట పొలాల్లో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు మండిపడుతున్నారు. ముందస్తుగా ప్రమాదాన్ని గుర్తించి తీగలను సరిచేసి ఉంటే ఈ విషాదం జరిగేది కాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోవాల్సిన పరిస్థితి ఉండేది కదాని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కుటుంబాన్ని ఆదుకునే దిక్కేవరు? ప్రాణం పోయిన తర్వాత పరిహారం ప్రకటించడం కంటే.. ప్రాణాలు పోకుండా విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టలేదనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ప్రతిరోజూ ప్రమాదకరమైన విద్యుత్ తీగల కిందుగా వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు అంటున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

గగ్గుపల్లి గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను వెంటనే పరిశీలించి, కిందికి వేలాడుతున్న తీగలను సరిచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమెండ్ చేస్తున్నారు.బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

## జూరాల నీటి విడుదల

ప్రజాగళం ప్రతినిధి,(జూరాల): జూరాల నీటి విడుదలకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు.రైతుల సాగునీటి అవసరాలపై మంత్రి కీలక ఆదేశాలతో అధికారులు బుధవారం ఉదయం జూరాల నుంచి నీటిని విడుదల చేసారు. ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు.



# ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షిం చిన కలెక్టర్, వచ్చే వారం నాటికి ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్ లో ఉండకుండా అన్నింటినీ పరిష్కరించాలని గడువు విధించారు.

తహసిల్దార్, ఆర్డీఓ లాగిన్లలోని అన్ని మాడ్యుల్స్ కు సంబంధించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ, భూభారతి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. హౌసింగ్ శాఖ పనితీరును సమీక్షిస్తూ, మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ పెండింగ్ ఇళ్ళ నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. రెండవ విడత మంజూరీలను వేగవంతం చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ఈ నెలాఖరు నాటికి పూర్తి కావాలని అన్నారు. 8274 డబుల్ బెడ్ రూమ్ లు పూర్తి కాగా, ఇప్పటికే వాటిలో 6713 ఇళ్ళ కేటాయింపులు పూర్తయ్యాయని, మిగిలిన 1561 ఇళ్ళను కూడా వారం వ్యవధిలో లబ్దిదారులకు లాటరీ పద్ధతిన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా కేటాయింపులు జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

మైనారిటీ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించాలి.

మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. మైనారిటీ సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ అబ్దుల్ హమీద్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. షాదీ ముబారక్ పథకం కింద జిల్లాకు 19.98 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం కేటాయించగా, 7.79 కోట్లు మాత్రమే ఇప్పటివరకు పంపిణీ జరిగిందన్నారు. ఇతర సంక్షేమ పథకాల విషయంలోనూ ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వివిధ పథకాల గురించి క్షేత్రస్థాయిలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా అర్హులైన ప్రతి ఒక్కరు పతకాలను సద్వినియోగం చేసుకునేలా, ప్రభుత్వ తోడ్పాటుతో లబ్ది పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. లబ్దిదారుల ఎంపిక విషయంలోనూ అధికారులు జాప్యం చేయకుండా దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ అర్హత కలిగిన వారికి ఆమోదం తెలుపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.



## మంగల్ పహాడ్ లో ఆయుష్ వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం.

ఎడపల్లి,సెప్టెంబర్ 23: (ప్రజా గళం) ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామంలో మం డల ఆయుష్ వైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థాని క గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత ఆయు ర్వేద శిబిరం ఏర్పాటు చేశారు.11వ జాతీయ ఆయు ర్వేద దినోత్సవాన్ని నిర్వహించారు.ఇది మనకెంతో గర్వకారణం అని,ఎందుకంటే ఆయుర్వేదం పుట్టింది మన భారత దేశంలోనే అని స్పష్టం చేశారు.ఆయుర్వే దమే కదా అని ప్రపంచ దేశాలు 4అంతగా ప్రపంచ దేశాలు పట్టించుకోలే దని పేర్కొన్నారు.గత 11 సంవ మహత్యాన్ని చదువుకుని,కనుక్కున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ దేశాలన్నీ మన భారత దేశం వైపు చూస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా దీర్ఘకాళి కంగా,మానసికంగ,శారీరకంగా రెండు కూడా ఆధునిక వైద్యం ఎలా తీసుకుంటామో,రోగమొచ్చిన తర్వాత రోగాన్ని తగ్గించడానికి తీసుకుంటామని అన్నారు. ఆయుర్వేదం ఆలా కాదు రోగం రాకుండా ఎలా జాగ్రత్త తీసుకోవాలని,ముందు చూపుగా అది సిమ్టమ్స్ ని రాకుండా చేస్తుందని,రెండు విధాలుగా,పని చేస్తుందని, అన్నారు.ఈ రోజు ఆయుర్వేద దినోత్సవం ఎందుకు ఎంపక చేశారంటే ప్రపంచ దేశాలు మన ఆయుర్వేదం కు ప్రాముఖ్యతను గుర్తించి సెప్టెంబర్ 23 న జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని జరుపుకుంటుందని అన్నా రు.ఈ సందర్భంగా ప్రజలు ఆయుర్వేదన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం అలవాటు చేసుకోవాలని కోరారు. అంతకుముందు డాక్టర్.నీలిమను,సర్పంచ్ చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపూర్ వీణ శ్రీనివాస్ గౌడ్,ఉపస ర్పంచ్ బట్టు బాబయ్య, కార్యదర్శి మహ మూద్ అలీ, చేపూర్ శ్రీనివాస్ గౌడ్,జిపివో లక్ష్మణ్ చారి,ఎంఎల్ హెచ్,పి.శైలేజ,ఆశా వర్కర్లు,విజయ, అనిత,ఆయుష్ ఫార్మసిస్ట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నేతలకు జాతీయ స్థాయిలో గుర్తింపు.. 28 రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లు

భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం వివిధ రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, సహ ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌ల జాబితాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు విడుదల చేశారు. ఈ కీలక నియామకాల్లో భాగంగా తెలంగాణకు చెందిన మహబూబ్‌నగర్ లోక్‌సభ సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు తమిళనాడు రాష్ట్ర సహ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ప్రాధాన్యత కలిగిన బాధ్యతలను అప్పగించిన జాతీయ నాయకత్వానికి, పార్టీ అగ్రనేతలకు డీకే అరుణ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఏపీకి చెందిన ప్రముఖ నేత దగ్గుబాటి పురందేశ్వరిని ఒడిశా రాష్ట్ర బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. తెలంగాణలోని సీనియర్ నేతలకు అధిష్టానం ఇతర రాష్ట్రాల నిర్వహణ బాధ్యతల్లో చోటు కల్పించింది. తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, గతంలో ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన కాసం వెంకటేశ్వర్లును కర్ణాటక రాష్ట్ర సహ ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్న కీలక నేతలకు పొరుగు రాష్ట్రాల బాధ్యతలను అప్పగించడం ద్వారా ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి జాతీయ నాయకత్వం ప్రాధాన్యతనిచ్చినట్లు స్పష్టమవుతోంది.మరోవైపు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి అధిష్టానం మునుపటి ఇన్‌ఛార్జ్ బృందాన్నే కొనసాగించాలని నిర్ణయించింది. తెలంగాణ బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా సునీల్ బన్సల్ తమ బాధ్యతల్లో కొనసాగనుండగా, ఆయనతో పాటు సహ ఇన్‌ఛార్జ్‌లుగా అభయ్ పాటిల్, రేఖా శర్మలు సేవలందించనున్నారు. రాష్ట్రంలో పార్టీ రాజకీయ స్థితిగతులు మరియు రాబోయే కార్యాచరణను దృష్టిలో ఉంచుకుని ముందస్తు అనుభవం ఉన్న బృందాన్నే కొనసాగించడానికే జాతీయ నాయకత్వం మొగ్గు చూపింది.

## గణేష్ శోభాయాత్రకు ఆటంకాలు లేకుండా చూడాలి.

కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్, పోలీసు శాఖల సమన్వయంతో పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా విద్యుత్ దీపాల ఏర్పాటు, రోడ్లపై గుంతల పూడ్చివేత, అవసరమైన చోట బీటీ రోడ్ల నిర్మాణం, వినాయకుల బావి వద్ద సౌకర్యాలు పరిశీలించడం జరిగిందన్నారు. మండప నిర్వాహకులు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ తిరుపతి, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, జగదీష్ కులకర్ణి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, జ్యోతి మురళి, నాయకులు పంచరెడ్డి శ్యామ్, శ్రీనివాస్, మరావర్ కృష్ణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో వినాయకుని వద్ద మహా అన్నప్రసాదం

### .. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు గ్రామస్తులు



ఇందల్వాయి సెప్టెంబర్ 22 ( ప్రజాగళం ప్రతినిధి ): మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో బుధవారం ఎస్సీ కాలనీలోని నాలుగు వాడల పెద్దమనుషుల ఆధ్వర్యంలో వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి మండప ప్రాంగణంలో మహా అన్నదానం,కార్యక్రమాన్ని చేపట్టారు.ముందుగా మండపంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు.గ్రామంలోని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలోభక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని,అన్న,తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సుధర్ పెద్దమనిషి తుమ్మల సత్యం, తుప్ప సాయి బాబా,పాశం చిన్న నరసయ్య,కెపి గంగారం, నాలుగో ఆడకట్ల సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం యూత్ సభ్యులు,సంఘ సభ్యులు,భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 24 వ డివిజన్లో గణపతి హోమం





నిజామాబాద్ సెప్టెంబర్ 23 ( ప్రజాగళం ప్రతినిధి ) : 24వ డివిజన్లో చింత చెట్టు మైసమ్మ వద్ద శీతలమాత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నగర బిజెజ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ దంపతులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గణపతి హోమం అనేది విఘ్నాలు తొలగిపోవడానికి, కార్యసిద్ధికి, ఆరోగ్యానికి మరియు సకల ఐశ్వర్యాల ప్రాప్తికి చేసే అత్యంత పవిత్రమైన వైదిక పూజా కార్యక్రమని, ఏ శుభకార్యం ప్రారంభించినా విఘ్నేశ్వరునికి పూజ చేయడం మన సాంప్రదాయం, అలాగే ఏవైనా పెద్ద సమస్యలు, అడ్డంకులు ఉన్నప్పుడు గణపతి యజ్ఞం నిర్వహించడం విశేష ఫలితాన్నిస్తుందని తెలిపారు. మన ధర్మంలో ఏ పని ప్రారంభించినా, ఏ పూజ చేసినా మొదట ఆ విఘ్నేశ్వరుడిని ఆరాధించడం మన ఆచారం. అటువంటి లం బోదరుని ఉత్సవాలను, యజ్ఞాలను ప్రతి ఏటా మనమందరం కలిసికట్టుగా, ఒక పండుగలా జరుపుకోవాలని తెలిపారు. వినాయకుడు కేవలం పూజలందుకునే దేవుడే కాదు, ఆయన ప్రతి రూపం వెనుక ఒక గొప్ప జీవిత సత్యం ఉంది. పవిత్రమైన వినాయక యజ్ఞాలు మరియు పూజల వల్ల మన సమాజానికి, మన కుటుంబాలకు సకల శుభాలు కలుగుతాయని మనలో ఐక్యత, సద్భావన పెరుగుతాయని, ఈ ఉత్సవాల్లో మనమంతా పాల్గొని ఆ స్వామి కృపకు పాత్రులవుదాం. ఈ వేడుకను ఇంత వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఆ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో మనందరి విఘ్నాలు తొలగిపోయి, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షిస్తున్నాని తెలిపారు.

# తాహసిల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం -తీవ్ర ఇబ్బందుల్లో మండలం ప్రజలు, రైతులు




ఇందల్వాయి, సెప్టెంబర్ 23 ( ప్రజాగళం ప్రతినిధి ) :మండల తాహసిల్దార్ కార్యాలయంలో అధికారుల, సిబ్బంది అలసత్వం, నిర్లక్ష్య వైఖరి సరికొత్త పరాకాష్టకు చేరింది. పాలనను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల పలు కీలక పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీనితో రోజువారీగా కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

భూ సమస్యలు, మ్యుటేషన్ల కోసం నెలల తరబడి నిరీక్షణ:

ముఖ్యంగా రెవెన్యూ విభాగానికి సంబంధించి భూముల సర్వే, మ్యుటేషన్లు, పాస్ పుస్తకాల సవరణలు, వారసత్వ హక్కుల బదిలీ వంటి పనుల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. రోజులు, వారాలు గడుస్తున్నా అధికారులు సాంకేతిక కారణాలు, విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే రెవెన్యూ పత్రాలు తప్పనిసరి కావడంతో, పనులు పూర్తికాక ఎంతోమంది రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.

సర్టిఫికెట్లు రాక విద్యార్థుల అవస్థలు:

మరొకవైపు రాబోయే విద్యాసంవత్సరం అడ్మిషన్లు, స్కాలర్షిప్‌లు, ఉద్యోగ దరఖాస్తుల కోసం అవసరమైన కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల (సర్టిఫికెట్లు) కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నిరాశే ఎదురవుతోంది. మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకొని గడువు ముగిసినా అధికారుల డిజిటల్ సంతకాలు కాకపోవడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లోనే మూలుగుతున్నాయి. సమయానికి సర్టిఫికెట్లు అందక విలువైన అవకాశాలు చేజారిపోతున్నాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సమయపాలన కరువైంది --
గైర్హాజరుపై మండిపాటు:

కార్యాలయంలో పనిచేసే పలువురు అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధుల హాజరు కాకపోవడం, వచ్చిన కొద్దిసేపటికే పనుల సాకుతో బయటకు వెళ్లడం సాధారణంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆటోలు, బస్సులు మారి ఎన్నో ఆశలతో కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు అధికారుల కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తుండటంతో నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు చేసినా క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి:

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇందల్వాయి తాహసిల్దార్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై, సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అవస్థలకు గురవుతున్నారు ఏమన్నా అంటే ఎస్ఐఆర్ పేరిట విధులకు డుమ్మా కొడుతూ ప్రజలతో ఆటలు ఆడుతున్న అధికారులను వెంటనే విధుల నుండి తొలగించి ప్రజలకు సమస్యల పట్ల పరిష్కారం చూపాలని ప్రజలతో ఆడుకోవడం సరికాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కుల ఆదాయాల సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. లోపల ఎన్నో విధాలుగా సమస్యలకు గురవుతున్న రైతులు ప్రజలు నెలల తరబడి ఏదన్న పని అడిగితే తిరగవలసిందే గాని పని జరగకపోవడం చాలా విచారకరమని ప్రజలు వాపోతున్నారు ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ప్రజలను ఇబ్బందులు పెట్టడం మానుకోవాలని సూచించారు.

# ఉద్యోగస్తుల సమస్యల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి : పి.దాసు రాష్ట్రఉపాధ్యక్షులు

నిజామాబాద్ సెప్టెంబర్ 23 ( ప్రజాగళం ప్రతినిధి ) ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల దశల వారి పోరాట కార్యక్రమాన్ని ప్రకటించి ఉద్యమిస్తామని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.దాస్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వేల్పూర్ మండలంలో సభ్యత్వ నమోదులో భాగంగా వివిధ పాఠశాలలను పర్యటించి పాఠశాలల్లో ఏర్పాటైన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తన మానిఫెస్టోలో పేర్కొన్న సమస్యలలో ఒకటైన సిపిఎస్ రద్దు, మెరుగైన ఫిట్మెంట్తో పిఆర్ సి అమలు, క్రమం తప్పకుండా కరువు భత్యం విడుదల, పెండింగ్ బకాయిల చెల్లింపులు మొదలైన సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు గడిచినా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో అనివార్యంగా టీజేఏ జెఎసి దశల వారి ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని మొదటి దశలో గత నెల 27న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో వేలాది మందితో ధర్నాల నిర్వహించామని రెండవ దశ చలో హైదరాబాద్ ఈనెల 10న నిర్వహించవలసి ఉండగా ఒక్కరోజు ముందు చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు ఉద్యోగ సంఘ నాయకులతో నాటకీయంగా చర్చలు జరిపి తక్షణమే పిఆర్సి కమిషన్ చైర్మన్ శివశంకర్ నుండి రిపోర్టు తెప్పిస్తామని, మిగతా డిమాండ్లు తక్షణ పరిష్కారం కొరకు హామీ పడిన దానికి కట్టుబడకపోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 13 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను నమ్మించి మోసగించినట్లు అయిందని, చర్చల పేరిట మూడుసార్లు తేదీలు మారుస్తూ ప్రభుత్వం దోబూచులాడుతున్న వైఖరి సరైంది కాదని తక్షణమే ప్రభుత్వం హామీ పడిన సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పి. దాస్ డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు రాంనరి పెంటన్న మాట్లాడుతూ దసరా సెలవులలో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు చేపట్టాలని, బోధనకు ఆటంకం కలగకుండా వివిధ రకాల శిక్షణలను వేసవి సెలవులలోనే నిర్వహించాలని, పిఆర్ సి ని 51% ఫిట్మెంట్తో జూలై 2023 నుండి అమలు చేయాలని, సిపిఎస్ రద్దుకు అధ్యయన కమిటీకి నిర్దిష్ట గడువు రెండు మాసాలు విధించి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు చర్యలు తీసుకోవాలని, 6 పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, పెండింగ్ బకాయిల కొరకు ప్రతినెల 2000 కోట్లు కేటాయించాలని, కేజీబీవీ ఉద్యోగుల సమ్మె కాలం వేతనం తక్షణమే చెల్లించాలని, వీరికి మినిమం టైమ్ స్కేలు వర్తింప జేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, 317 జీవో బాధితులకు 190 జీవో ద్వారా న్యాయం జరగలేదని బదిలీలు చేసి వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈరోజు... జెడ్పిహెచ్ఎస్. వాతే ,ఎబెనెఅబతీ, ఝఎనెశీతీఖ తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది ఈరోజు పర్యటనలో జిల్లా అధ్యక్షులు బాలయ్య,జిల్లా కార్యదర్శి షేక్ మదర్, మండల నాయకులు గంగ నరసయ్య పాల్గొన్నారు.

# ఐ.టీ టవర్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్, సెప్టెంబర్ 23 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐ.టీ టవర్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. ఐ.టీ టవర్ కేంద్రంగా కొనసాగుతున్న వివిధ కంపెనీల వివరాలను, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 13 కంపెనీలలో 380 మంది వరకు పని చేస్తున్నారని టీ.జీ.ఐ.ఐ.సీ జోనల్ మేనేజర్ శివ ప్రసాద్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా కంపెనీల నిర్వాహకులను, అందులో పని చేస్తున్న ఐ.టీ ఉద్యోగులను కలిసి స్థానికంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీయగా, వారు సంతృప్తి వ్యక్తం చేశారు. సాధ్యమైనంత మేరకు ఎక్కువ కంపెనీలు స్థానికంగా నెలకొల్పేలా చూడాలని, తద్వారా ఈ ప్రాంత యువతకు స్థానికంగా మరింత ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సూచించారు. వినూత్న ఆలోచనలు, సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్ట్ అప్ కంపెనీలకు ఐ.టీ టవర్ చక్కటి వేదికగా నిలుస్తుందని, దీ కలెక్టర్ వెంట టీ.జీ.ఐ.ఐ.సీ ఏ.ఈ శివకృష్ణ ఉన్నారు.



# ఎల్‌నివో ఎఫెక్ట్ తెలంగాణలో విద్యుత్ సంక్షోభం ముప్పు.

హైదరాబాద్:సెప్టెంబర్ 23: రాష్ట్రంలో కరెంట్ కష్టాలు ముంచుకొస్తున్నాయి. ఒకవైపు కరెంటు డిమాండ్ ఆల్‌టైమ్ హైకి చేరుతుంటే.. మరోవైపు కీలక విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తికి బ్రేకులు పడుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గడం.. జల విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం.. థర్మల్ ప్లాంట్లకు బొగ్గు కొరత.. ఈ పరిణామాలన్నీ కలిసొస్తే తెలంగాణ పవర్ సిస్టమ్‌పై ఎంత ఒత్తిడి పడుతోంది. ఎల్‌నివోతో రానున్న రోజుల్లో తెలంగాణకు కరెంట్ కష్టాలు తప్పేటట్టు లేదు.ఎల్‌నివో ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది. అదే స్థాయిలో తెలంగాణలో కరెంట్ డిమాండ్ దూసుకెళ్తోంది.. రికార్డు స్థాయిలో విద్యుత్ అవసరం పెరుగుతోంది. కానీ అదే సమయంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఒకవైపు బొగ్గు కొరతతో థర్మల్ ప్లాంట్లు ఉక్కిరిబిక్కిరి.. మరోవైపు వర్షాభావంతో జల విద్యుత్‌కు గండంగా మారింది. ఇప్పటికే రాష్ట్ర విద్యుత్ డిమాండ్ 19,543 మెగావాట్ల ఆల్‌టైమ్ హైని తాకింది. గత ఏడాది ఇదే సమయంలో నమోదైన 15,906 మెగావాట్లతో పోలిస్తే ఇది దాదాపు 23 శాతం అధికంగా ఉంది. సాధారణంగా సెప్టెంబర్ లో డిమాండ్ కొంత తగ్గాల్సి ఉన్నా.. వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, ఉక్కపోత కారణంగా ఏసీల వినియోగం కొనసాగడం కూడా వినియోగాన్ని పెంచుతోంది. ఇక్కడే అసలు టెన్షన్ మొదలైంది. డిమాండ్ పెరుగుతున్న సమయంలోనే రాష్ట్రంలోని కొన్ని కీలక విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోవడం పవర్ సిస్టమ్‌పై అదనపు ఒత్తిడిని పెంచుతోంది. రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్‌కు తగ్గట్టుగా సప్లై చేయాల్సిన పవర్ ప్లాంట్లు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. మొత్తం మూడు థర్మల్, రెండు హైడల్ ప్రాజెక్టుల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. రాష్ట్రంలోనే



ప్రతిష్ఠాత్మకమైన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కొరత పెద్ద శాపంగా మారింది. బొగ్గు రాక.. ప్లాంట్లు నడవక.. యాదాద్రిలో ఏకంగా రెండు యూనిట్లను మూసివేయాల్సి వచ్చింది. నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఏకంగా 1,600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలిగింది. ప్రధానంగా నాణ్యమైన బొగ్గు సరఫరా కాకపోవడమే ఉత్పత్తికి ప్రధాన కారణంగా అధికారులు చెబుతున్నారు. ఇటు చూస్తే కేటీపీఎస్, అటు చూస్తే బీటీపీఎస్ ప్లాంట్లు కూడా బొగ్గు దొరక్క తంటాలు పడుతున్నాయి. ఇక భద్రాద్రి ప్లాంట్ కథ మరీ దారుణం! ఇక్కడ బొగ్గు సమస్యకు తోడు.. నిర్వహణ లోపాలు, సాంకేతిక సమస్యలు తోడయ్యాయి. ఫలితంగా 1080 మెగావాట్ల సామర్థ్యం కలిగిన భద్రాద్రి పవర్ ప్లాంట్ లో రెండు కీలక యూనిట్లు మూత పడ్డాయి. దీంతో మరో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి గండి పడింది. 2600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు తవ్వకాలు తగ్గిపోవడంతో అక్కడ కూడా ఉత్పత్తి పడిపోయింది. వారంలోనే రాష్ట్రంలోని మూడు థర్మల్, రెండు హైడల్ యూనిట్లలో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. మూడు థర్మల్ యూనిట్లకే కలిపి సుమారు 1,870 మెగావాట్ల ఉత్పత్తి ప్రభావితమైంది.

# గణపతి నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు : బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్







ఆదిలాబాద్ , సెప్టెంబర్ 23 (ప్రజా గళం): రిమ్స్ ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి. నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. సీసీటీవీ, డ్రోన్ కెమెరాలతో నిమజ్జన కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలి. పెనుగంగ నిమజ్జన ప్రాంతం, రిమ్స్, కమాండ్ కంట్రోల్ సెంటర్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డీఐజీ. బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ బుధవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకున్న డీఐజీకి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ పోలీస్ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న గణపతి నిమజ్జన ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ తీగలు, వాహనాల రాకపోకలు, భక్తుల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. జైనథ్ మండలం పెనుగంగ వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాన్ని డీఐజీ పరిశీలించారు. నిమజ్జన సమయంలో భక్తులు, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రిమ్స్ ఘటనపై డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ ఆరా అనంతరం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ ఇటీవల జరిగిన ఏసీ పేలుడు ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటన జరిగిన సమయంలో 27 మంది చిన్నారులు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఘటన అనంతరం చికిత్స పొందుతూ రెండు రోజుల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలిపారు. మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులకు డీఐజీ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణపతి నిమజ్జన ఉత్సవాల బందోబస్తులో జిల్లా పోలీస్ యంత్రాంగం నిమగ్నమై ఉన్న సమయంలో ఘటన సమాచారం అందిన వెంటనే క్షణాల వ్యవధిలో స్పందించి సహాయక చర్యలు చేపట్టిన పోలీస్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది కృషిని డీఐజీ అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం, సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టడం వల్ల ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు సాధ్యమైనంత వరకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం ఆదిలాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన డీఐజీ సీసీటీవీ కెమెరాల పనితీరు, పర్యవేక్షణ విధానాన్ని పరిశీలించారు. గణపతి నిమజ్జన ఉత్సవాల సమయంలో సీసీటీవీ కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ప్రధాన ప్రాంతాలు, నిమజ్జన మార్గాలు, రద్దీ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ బందోబస్తును మరింత పటిష్టం చేయాలని తెలిపారు. తదుపరి ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డీఐజీ పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు విధానం వాటి పురోగతి, పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల స్థితిగతులు, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ప్రజలకు సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు సూచించారు. గణపతి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ సూచించారు. భక్తులు కూడా పోలీసులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, అదనపు ఎస్పీలు పి. మౌనిక ఐపీఎస్, బి. సురేందర్ రావు, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎం. వెంకట నర్సయ్య, పట్టణ సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.